
ఫ్రీజాబ్ ఎలర్ట్.కామ్ - డైలీ పి.డి.ఎఫ్
అన్ని పోటీ పరీక్షల కరెంట్ ఎఫైర్స్ లో ముందడుగు
కరెంట్ ఎఫైర్స్
క్విజ్
జాబ్ ఎలర్ట్స్
WWW.FREEJOBALERT.COM

## నోబెల్ కి నామినేట్ అయిన గ్రెటా

స్వీడన్ దేశానికి చెందిన 16 సంవత్సరాల గ్రెటా థంబెర్గ్ నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ అయింది. ఈమె పర్యావరణ పరిరక్షణ కోసం చేస్తున్న పోరాటానికిగాను నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ అయింది. అయితే ఇప్పటివరకు నోబెల్ శాంతి బహుతి అందుకున్న వారిలో మలాలా అత్యంత పిన్నవయస్కురాలు.

## అమెరికాలో బాంబ్ సైక్లోన్

అమెరికాలో బాంబ్ సైక్లోన్ తుఫాను ఏర్పడింది. రాకీ పర్వతాల నుంచి భారీగా వస్తున్న చలిగాలులు ఎక్కువగా ఉండడం వలన ఈ సైక్లోన్ ఏర్పడింది.

## ప్రపంచ వినియోగదారుల దినోత్సవం

ప్రతి సం|| మార్చి 15వ తేదీన ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. దీని థీమ్ "Trusted Smart Products".

## అగ్రి మార్కెట్ మౌలిక నిధి

గ్రామీణ వ్యవసాయ మార్కెట్ల క్రమబద్ధీకరించిన టోకు మార్కెట్ల అభివృద్ధి, స్థాయి పెంపునకు గాను రూ. 2,000 కోట్లతో అగ్రి-మార్కెట్ మౌలిక సదుపాయాల నిధి ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. 10,000 గ్రామాలు, 585 మార్కెట్ కమిటీల్లో మౌలిక వసతుల అభివృద్ధికిగాను రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు రాయితీ రుణాలను AIMF అందిస్తోంది.

## ATM కార్డు లేకుండానే నగదు విత్‌డ్రా

ప్రభుత్వరంగ బ్యాకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI) మరొక వినూత్న సేవలకు శ్రీకారం చుట్టింది. యోనో యాప్ ద్వారా ATM కార్డు అవసరం లేకుండానే నగదు ఉపసంహరణ సేవలను ప్రారంభించింది.

## హిమాలయ రాష్ట్రాలపై వాతావరణ చిత్రపటాలు

IIT-గువహటి, IIT-మండి, IISC-బెంగుళూరు అన్ని సంయుక్తంగా భారతదేశంలో 12 హిమాలయ ప్రాంతాల్లోని రాష్ట్రాలపై వాతావరణ చిత్రపటాలు రూపొందించారు. ఆ రాష్ట్రాలు అస్సాం, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, త్రిపుర, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం, పశ్చిమ బెంగాల్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్ముకశ్మీర్.

## న్యూజిలాండ్ మృతులకు సైకత నివాళి

జాతి విద్వేషం తలకెక్కిన ఓ యువకుడు న్యూజిలాండ్ క్రైస్ట్‌చర్చ్ నగరంలో రెండు మసీదుల్లో శుక్రవారం జరిపిన కాల్పుల్లో చనిపోయిన 49 మందికి ప్రముఖ సైకత శిల్పి సుదర్శన్ పట్నాయక్ సైకత నివాళి అర్పించారు.

## క్రికెటర్ శ్రీశాంత్‌కు జీవితకాలం నిషేదం రద్దు

స్పాట్ ఫిక్సింగ్ కేసులో జీవితకాల నిషేదం ఎదుర్కొంటున్న క్రికెటర్ శ్రీశాంత్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. బిసిసిఐ విధించిన జీవితకాల నిషేదాన్ని సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. శ్రీశాంత్‌పై విధించిన శాశ్వత బహిష్కరణను BCCI పున:సమీక్షించాలని పేర్కొంది.

## కృష్ణానదిపై త్రిసభ్య కమిటి

కృష్ణానదిపై త్రిసభ్య కమిటీ ప్రకారం APకి 17.5 TMCలు, తెలంగాణకు 29 TMCల నీటిని విడుదల చేయాలని నిర్ణయించారు. దీనిప్రకారం కృష్ణానదీ యాజమాన్య బోర్డు ఛైర్మన్ ఆర్కే జైన్ శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేశారు.

## మొట్టమొదటి మహిళా గార్డుగా మాధవి

సికింద్రాబాద్ డివిజన్‌లో మొట్టమొదటి మహిళా గార్డుగా మాధవిని నియమించారు. ఈమె వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేట రైల్వే డ్రైవర్ల కార్యాలయం కేంద్రంగా మాధవి విధులను నిర్వహిస్తున్నారు.

## స్పెషల్ స్టోరీ

## ప్రపంచ అవినీతి సూచి-2018

జర్మనీకి చెందిన ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ అనే అవినీతి నిరోధక స్వచ్ఛంద సంస్థ 2018 సంవత్సరానికి సంబంధించి రూపొందించిన ప్రపంచ అవినీతి సూచీ నివేదికను విడుదల చేసింది. 2018 ప్రభుత్వ రంగంలో అవినీతి, పత్రికా స్వేచ్ఛ అంశాలను పరిగణనలోకి తీసుకొని 180 దేశాల్లో అధ్యయనం చేసి ఆయా దేశాలకు 0 నుండి 100 వరకు స్కోర్ ఇచ్చింది. ఈ స్కోరు ప్రకారం ర్యాంకులు కేటాయించింది. 0 అంటే అత్యధిక స్థాయి అవినీతి, 100 స్కోరు అంటే అత్యంత స్వచ్ఛమైన దేశంగానూ పరిగణలోకి తీసుకున్నారు. మొదటి స్థానంలో డెన్మార్క్, రెండవ స్థానంలో న్యూజిలాండ్ నిలిచాయి. భారతదేశం 78వ స్థానంలో నిలిచింది. సోమాలియా చివరి స్థానంలో నిలిచింది. అమెరికాకు 22, చైనాకు 87, పాకిస్తాన్‌కు 117వ స్థానం లభించాయి.

## క్విజ్

1) నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ అయిన గ్రెటా థంబెర్గ్ ఏదశానికి చెందిన వ్యక్తి?
(A) స్వీడన్
(B) నార్వే
(C) బ్రిటన్
(D) రష్యా
Ans:A

2) బాంబ్ సైక్లోన్ తుఫాను ఏదేశంలో ఏర్పడింది?
(A) రష్యా
(B) బ్రిటన్
(C) అమెరికా
(D) జపాన్
Ans:C

3) ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని ఏరోజున జరుపుకుంటారు?
(A) జనవరి 15
(B) ఫిబ్రవరి 15
(C) మార్చి 15
(D) మే 15
Ans:C

4) ఎన్ని కోట్ల రూపాయలతో అగ్రి-మార్కెట్ మౌలిక సదుపాయాల నిధి కేంద్రం ప్రారంభించింది?
(A) 10,000
(B) 20,000
(C) 2,000
(D) 1000
Ans:C

5) ATM కార్డు లేకుండానే నగదు విత్‌డ్రా చేసే పద్ధతిని ఏబ్యాంకు ప్రారంభించింది?
(A) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(B) కెనరా బ్యాంక్
(C) యుకో బ్యాంక్
(D) యూనివర్సల్ బ్యాంక్
Ans:A

6) ఎన్ని హిమాలయ రాష్ట్రాలపై వాతావరణ చిత్రపటాలు రూపొందించారు?
(A) 12
(B) 14
(C) 18
(D) 20
Ans:A

7) భారతదేశంలో పూరి తీరంలో న్యూజిలాండ్ మృతులకు సైకత నివాళి ఎవరు అర్పించారు?
(A) సుదర్శన్ పటేల్
(B) సుదర్శన్ పట్నాయక్
(C) రామేశ్వర్ భీమ్
(D) ఏదీకాదు
Ans:B

8) క్రికెటర్ శ్రీశాంత్‌కు జీవితకాలం నిషేదం రద్దు చేసిన కోర్టు ఏది?
(A) ఢిల్లీ హైకోర్టు
(B) మద్రాస్ హైకోర్టు
(C) సుప్రీంకోర్టు
(D) ముంబాయి హైకోర్టు
Ans:C

9) కృష్ణానదిపై వేసిన త్రిసభ్య కమిటి ప్రకారం APకి ఎన్ని TMCల నిటిని విడుదల చేయాలి?
(A) 29 TMC
(B) 17.5 TMC
(C) 14.5 TMC
(D) 15 TMC
Ans:B

10) సికింద్రాబాద్ డివిజన్‌లో మొట్టమొదటి మహిళా గార్డుగా ఎవరిని నియమించారు?
(A) రజనీ
(B) రమ్యకుమారి
(C) మాధవి
(D) ఏదీకాదు
Ans:C

## JOB ALERTS

**RRB Recruitment 2019**
Exam Name: Ministerial & Isolated Category Posts
Vacancies: 1665
Qualification: 10+2, Any Degree, PG
Last Date: 07-04-2019
Online Apply Link
https://bit.ly/2TG5gwD

**SSC Recruitment 2019**
Exam Name: CHSL (10+2) Exam
Qualification: 12th Class
Last Date: 05-04-2019
Online Apply Link
https://bit.ly/2ECIDkc

**RRB Recruitment 2019**
Vacancies: 1937
Exam Name: Paramedical Staff
Qualification: GNM, 12th Class, Diploma, Any Degree, PG
Last Date: 02-04-2019
Online Apply Link
https://bit.ly/2SMPTOk

**LIC Recruitment 2019**
Vacancies: 590
Exam Name: AAO
Qualification: Any Degree, PG, CA
Last Date: 22-03-2019
Online Apply Link
https://bit.ly/2ThK291

**RRB Recruitment 2019**
Exam Name: Ministerial & Isolated Category Posts
Vacancies: 103769
Qualification:10th Class or ITI
Last Date: 12-04-2019
Online Apply Link
https://bit.ly/2FcuDOz

**Indian Navy Recruitment 2019**
Vacancies: 554
Exam Name: Tradesman Mate
Qualification: 10th Class, ITI
Last Date: 15-03-2019
Online Apply Link
https://bit.ly/2EzIFuz

**FCI Recruitment 2019**
Vacancies: 4103
Exam Name: JE, Typist, Asst & Steno
Qualification: Diploma, Degree (Engg)
Last Date: 25-03-2019
Online Apply Link
https://bit.ly/2T6fUwy

**RRB Recruitment 2019**
Vacancies: 35277
Exam Name: NTPC
Qualification: 12th Class, Any Degree
Last Date: 31-03--2019
Online Apply Link
https://bit.ly/2SjOFdc

**APPSC Recruitment 2019**
Vacancies: 430
Exam Name: Forest & Asst Beat Officer
Qualification: 10+2
Last Date: 27-03-2019
Online Apply Link
https://bit.ly/2RZ4MNk

**NTA Recruitment 2019**
Exam Name: UGC NET June 2019
Last Date: 30-03-2019
Online Apply Link
https://bit.ly/2DgRK8v